అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



పథకాలపై అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 16వ వార్డులో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో అక్రమ లేఅవుట్లు ఉండటంతో రహదారి చాలా ఇరుకుగా తయారైందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. డ్రైనేజీ కాలువలను సరిగ్గా శుభ్రం చేయడం లేదని పలువురు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే.. ఎప్పటికప్పుడు కాలువలు, రహదారులు శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ఆదేశించారు. తమకు ఇంటి పట్టా వచ్చినా బిల్లులు పడలేదని పలువురు లబ్ధిదారులు తమ సమస్యను చెప్పుకున్నారు. వెంటనే హౌసింగ్ ఏఈతో మాట్లాడిన ఎమ్మెల్యే.. బిల్లులు త్వరితగతిన పడేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. సచివాలయ పరిధిలో ఏ చిన్న సమస్య కూడా పెండింగ్‌లో ఉండకూడదన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు వారి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, నాయకులు కాచర్ల అంజి, కేశగాళ్ల కృష్ణ, గుద్దిటి నారాయణస్వామి, తిరుపతయ్య, పోలా శ్రీనివాసులు, కాళంగి శీన, గంగాదేవి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ధర్మవరం: పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ ఉమాదేవి, లోనికోట వార్డు ఇన్‌చార్జ్ తొండమాల రవి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముస్లిం మత పెద్దలు, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు.

రంజాన్ శుభాకాంక్షలు

- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి



పుట్టపర్తి/ధర్మవరం/కదిరి టౌన్: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతన కలయికే రంజాన్ అని పేర్కొన్నారు.

యూత్ కన్వీనర్‌గా అంకె అశోక్

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్‌గా కనగానపల్లికి చెందిన అంకె అశోక్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు పార్టీ మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు.

క్లుప్తంగా

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం



నీటిని పారబోయిస్తున్న ఏఎన్‌ఎంలు

తాడిమర్రి: పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య సిబ్బంది గ్రామస్తులకు సూచించారు. తాడిమర్రి, నార్శింపల్లి, పెద్దకోట్ల, ఎం.అగ్రహారం, పిన్నదరి తదితర గ్రామాల్లో శుక్రవారం ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు డ్రైడే–ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో నీటి తొట్టెలను శుభ్రం చేయించి, దోమల నివారణకు యాంటి లార్వా చేయించారు. మురుగునీటి గుంతలను గుర్తించి పైరేత్రియం చల్లించారు. వేస్టాయిల్ ఉండలు వేయించారు. పారిశుధ్యం లోపించిన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల నివారణ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తాడిమర్రి: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ ఉపవాస దినాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మసీదులో 100 పేదల ముస్లిం కుటుంబాలకు కిలో చికెన్, కిలో గోధుమ పిండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్ రెడ్డి, మారక శివారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, కో–ఆప్షన్ సభ్యులు బాబాఫక్రుద్దీన్, విశ్వనాథ్, చిన్నగంగిరెడ్డి, హోటల్ మహబూబ్‌బాషా, షబ్బీర్, ఇస్మాయిల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ పోలప్ప

ఓడీ చెరువు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంపీడీఓ పోలప్ప అన్నారు. శుక్రవారం గౌనిపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ మేరకు భోజనం అందిస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ ఉద్యోగుల హాజరును పరిశీలించారు. సచివాలయంలో ప్రదర్శించిన లబ్ధిదారుల జాబితాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హుల జాబితాలతో పాటు అనర్హుల వివరాలతో జాబితాను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి కళ్యాణి పాల్గొన్నారు.

ఘనంగా 'జుమ్మతుల్ విదా'



జకాత్, రంజాన్ విశిష్టతను తెలియజేస్తున్న హజ్రత్ యూసుఫ్

ఎన్‌పీకుంట: పవిత్ర రంజాన్ మాసంలోని చివరి శుక్రవారాన్ని (జుమ్మతుల్ విదా) ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇమాం హజ్రత్ యూసుఫ్ మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు హలైహి వసల్లం) జీవిత విశేషాలు, దివ్య ఖురాన్ విశిష్టతను వివరించారు. మోక్షానికి అర్హమైన మానవ జన్మను ప్రసాదించినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ఒక్కరూ తమ స్థిర, చరాస్తులు నగలు, నగదు, సంపదను విలువ కట్టి అందులో నుంచి 2.5 శాతం జకాత్, ఫిత్రా, సద్ఖా రూపంలో పండుగ నమాజుకు ముందే విధిగా పేదలకు దాన, ధర్మాలు చేయాలని సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



వివరాలు తెలుసుకుంటున్న కదిరి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కదిరి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ తిప్పేంద్రనాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యశాలలో ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు విచ్చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వచ్చే రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్, ఎన్‌సీడీ సీడీ సర్వే, ఎఫ్‌పీసీ అమలు, పీహెచ్‌సీలో జరిగే ప్రసవాలు, ల్యాబ్, ఫార్మసీలను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. వైద్యాధికారి గంగిరెడి పాల్గొన్నారు.

అల్లా దీవెనలతో అందరూ బాగుండాలి



ఆత్మకూరులోని మసీదులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు: అల్లా దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరుకున్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటించారు. జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ముస్లిం పెద్దలతో కలిసి స్థానిక మసీద్‌లో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు తోఫా అందించారు. పేద ముస్లింలు పండుగ పూట సంతోషంగా జరుపుకోవాలని నియోజక వర్గంలోని 7,000 కుటుంబాలకు రంజాన్ తోఫా అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ:
మండల కేంద్రంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. స్థానికంగా ఉన్న ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం, కనకదాసు కల్యాణ మండపంలో ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలత, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

రామగిరి: మండలంలోని పేరూరుడ్యాంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. రెన్యూ గాలిమరల కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ రాజేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఆజాద్, ఎంపీపీ కవ్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ రమేష్, సర్పంచులు మీనుగ నాగరాజు, నరేంద్ర, ఓబిరెడ్డి, సిద్ధన్న, రామ్మూర్తి నాయకులు నరసింహారెడ్డి, ఆదిరెడ్డి, జయచంద్రారెడ్డి, మల్లికార్జున, మోహన్, వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, గుడుసాల వెంకటేశులు, ఈశ్వరయ్య, ఆనంద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌కే మా మద్దతు



బత్తలపల్లి: కరపత్రాలు అందజేస్తున్న కురుబ కార్పొరేషన్ చైర్మన్ సూర్యప్రకాష్ బాబు



పుట్టపర్తి అర్బన్: పథకాలను వివరిస్తున్న పార్టీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర రెడ్డి

- 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ప్రజల స్పందన

పుట్టపర్తి అర్బన్: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి, మంచి మెజార్టీతో గెలిపించాలని పార్టీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండలం అమగొండపాళ్యం, రాగేపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరిగి స్టిక్కర్లను అతికించారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నాలుగేళ్ల కాలంలో సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. లక్షలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని వివరించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో లోచర్ల మాజీ సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే టీడీపీ అధినేత చంద్రబాబుకు చెప్పుకునేందుకు ఎలాంటి పథకాలు లేవు. సంక్షేమ పథకాలతో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో సర్పంచు అక్కిం కాశమ్మతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇళ్ల యాజమానుల అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అక్కిం నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాకే గోపాల్, జిక్రియా, ఈడిగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైస్ ఎంపీపీ పసల గాయత్రి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్యాదింటి గొల్లవాండ్లపల్లి గ్రామాల్లో స్థానికులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కదేవతల ఉరుసు



ఎలువ గంపల్లో అక్కదేవతలను ఊరేగిస్తున్న దృశ్యం

ఓడీ చెరువు: మండల పరిధిలోని గౌనిపల్లిలో శుక్రవారం అక్కదేవతల ఎలవగంప ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడుగురు అక్కదేవత విగ్రహాలకు పసుపు కుంకుమ, నల్లగాజులు, పండ్లు, పూలు, కాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. గొరవయ్యలు కొమ్ము‌వాయిద్యాలతో నృత్యం చేస్తూ పెద్ద బావి వద్ద ఉన్న అక్క దేవతల గుడికి చేరుకున్నారు. ఏడు కలశాలు, ఏడు వెదరు చేటలు, ఏడు జాకెట్లు, ఏడు పచ్చలతో సప్తబంధన చేశారు. అక్కదేవతల ప్రతిమలకు ప్రతిరూపంగా ఏడుగురు బాలికలకు పసుపు, కుంకుమతో జలాభిషేకం చేశారు. భక్తులు అక్కదేవతల పాటలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

అక్బరియా మసీదులో ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: పట్టణంలోని అక్బరియా మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎస్పీకి సన్మానం



ఎస్పీ మాధవరెడ్డిని సన్మానిస్తున్న కౌన్సిలర్లు

కొత్తచెరువు: ఎస్పీ మాధవరెడ్డిని శుక్రవారం వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్ విప్ సాయిగీత, కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణ రెడ్డి, నాయకులు కడప రాజ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వలంటీర్ మృతి

రామగిరి: మండలంలోని కానుగులకుంటకు చెందిన వలంటీర్ శివయ్య (32) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన మేరకు.. శివయ్య కొన్నాళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండేవాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

పౌష్టికాహారం అందించాలి



విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుబ్బారావు



అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి

ఎన్‌పీకుంట: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వంకమద్ది అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు కార్యకర్త తెలపడంతో.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మరికొమ్మదిన్నె, పి కొత్తపల్లి, పెడబల్లి పంచాయతీల్లో సుమారు 75 ఎకరాల అటవీ ప్రాంతంలో నాటిన మర్రి, వేప, జువ్వి, నారేపి, నెమలినారా మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌ఓ శ్రీనివాసులు, డీఆర్‌ఓ రామచంద్రనాయక్, సెక్షన్ అధికారి షామీర్ బాషా తదితరులు ఉన్నారు.

తాడిమర్రి: మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుబ్బారావు ఆదేశించారు. శుక్రవారం స్థానిక బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజనాన్ని పరిశీలించారు. అన్నం ముద్దగా ఉండటం, పప్పు సరిగా లేకపోవడంతో వార్డెన్ నాగరాజుపై అసహనం వ్యక్తం చేశారు.

నల్లమాడ: మండలంలోని గోపేపల్లిలో తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం పుట్టపర్తి ఆర్‌డీఓ భాగ్యరేఖ తనిఖీ చేశారు. పిల్లల హాజరు పట్టిక, కేంద్రం నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుల నియామకం



జి.గంగాద్రి



డాక్టర్ బి.సురేశ్




బి.మాధవరెడ్డి



ఫొటో సాయి

సాక్షి, పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా మండలానికి ఓ పరిశీలకుడు, సహపరిశీలకుడిని నియమించినట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అమడగూరు, పుట్టపర్తి రూరల్ మండలాలకు పరిశీలకులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అమడగూరు మండల పరిశీలకుడిగా జి.గంగాద్రి, సహపరిశీలకుడిగా డాక్టర్ బి.సురేశ్‌ను ఎంపిక చేశారు. అదే విధంగా పుట్టపర్తి రూరల్ మండల పరిశీలకుడిగా బి.మాధవరెడ్డి, సహపరిశీలకుడిగా ఫొటో సాయిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన వారు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తామన్నారు. తమ ఎంపికకు సహకరించిన పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం



భానుకోటలో శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: గ్రామాల్లో అవసరమైన ప్రతిచోటా నీటి శుద్ధి జలకేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని భానుకోట గ్రామంలో ఆయన శుద్ధ జలకేంద్రాన్ని ప్రారంభించారు. రెన్యూ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక బస్టాండ్ కూడలి పక్కన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా నియోజక వర్గంలో అన్ని చోట్లా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ నీటి కుళాయిలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. భానుకోటలో ఈ కార్యక్రమం కింద రూ.3 లక్షల పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇక గ్రామంలో విద్యుత్ సమస్యలు, హౌసింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల ఫెడరేషన్ చైర్మన్ నరసింహగౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, తహసీల్దార్ పీవీ రమణ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, అగ్రీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సర్పంచ్ బాలరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి, నాయకులు సుధీర్‌రెడ్డి, ప్రభాకర్, భాస్కర్, పరంధామరెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

పాఠశాల సామాజిక తనిఖీపై శిక్షణ

గాండ్లపెంట: స్థానిక ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం పాఠశాల సామాజిక తనిఖీపై ఉపాధ్యాయులకు ఎంఈఓ కృష్ణానాయక్ అధ్యక్షతన ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. సమాజంలో విద్యతోనే మార్పు తీసుకురాగలమన్నారు. అన్ని సమస్యలకు చదువే చక్కని పరిష్కారమని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి విద్య అందించాలన్న ఉద్దేశంతో అమలు చేస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, నాడు–నేడు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ బడులను బలోపేతం చేసిందన్నారు. సామజిక తనిఖీ పాఠశాల పనితీరు, మూల్యాంకనం మెరుగుపరుచుకోడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఏఎంఓ మహేందర్‌రెడ్డి, ఆర్పీ రవికుమార్, హెచ్ఎం శ్రీనివాసులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పుట్టపర్తి: రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మరాల సహకార సంఘం అధ్యక్షుడు బాలం రమణారెడ్డి పేర్కొన్నారు. మారాల సహకార సంఘం సొసైటీ సభ్యుడిగా ఉంటూ ప్రమాదవశాత్తూ మృతి చెందిన రైతు ఆదినారాయణ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సహకార బ్యాంక్ మేనేజర్ వేణుగోపాల్, సీఈఓ కమలాకర్‌రెడ్డి, సిబ్బంది మునికుమార్, ప్రతాప్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోండి

ధర్మవరం: రైతులను లంచాల పేరుతో వేధిస్తున్న లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని బడన్నపల్లి రైతులు జిల్లా కేంద్రంలో ట్రాన్స్‌కో డీఈ గోపినాథ్‌కు ఫిర్యాదు చేశారు. లైన్‌మెన్ మన్సూర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. లైన్‌మెన్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బడన్నపల్లి కేశవరెడ్డి, బాధిత రైతులు చంద్రాయుడు, పార్వతమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, నారాయణమ్మ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ జయప్రదం చేయండి

కదిరి టౌన్: పట్టణంలో ఈనెల 30వ తేదీన జరిగే మే డే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతీ యువకులు కార్మికులు ప్రజాస్వామిక వాదులు, మున్సిపల్ కార్మికులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

పథకాలపై సమీక్ష

తలుపుల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీఆర్ యాప్, ఎస్‌డీజీ సర్వే, ఆయుష్మాన్ భారత్ పథకాలపై శుక్రవారం వెల్ఫేర్, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో ఎంపీడీఓ రామానాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల వారీగా ఆన్‌లైన్ డేటాపై ఆరా తీశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఉద్యోగులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శకుంతల, ఉద్యోగులు పాల్గొన్నారు.

రామాపురంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్' సేవలు

తాడిమర్రి: మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు వైద్య చికిత్సలు అందించారు. 104 వాహనం సిబ్బంది, ఎంపీహెచ్ఓ నారాయణ స్వామి, ఎంఎల్‌హెచ్‌పీ సాయికీర్తన తదితర వైద్య సిబ్బంది వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు బీపీ, షుగర్, రక్త, మూత్ర పరీక్షలు చేశారు.

నేడు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడి రాక

తనకల్లు: రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ శనివారం మండలానికి రానున్నారు. ఉదయం 10 గంటలకు సీజీ ప్రాజెక్టు వద్ద ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో సమావేశాన్ని నిర్వహించనున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో చర్చిస్తారని గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు మూడే ప్రసాద్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మోదీని సాగనంపాలి

నల్లమాడ: కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీని సాగనంపాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. నల్లమాడలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి ర్యాలీ నిర్వహించారు. బీసీ వసతి గృహం నుంచి వైఎస్సార్ కూడలి వరకూ ర్యాలీ కొనసాగింది.

పుట్టపర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30 వరకూ ప్రచారభేరి నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు.

కంటి అద్దాల పంపిణీ

బత్తలపల్లి: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో విద్యను అభ్యసిస్తున్న పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కంటి అద్దాలను ఆయా పాఠశాలల్లో వైద్య సిబ్బంది పంపిణీ చేశారు.

కనగానపల్లి: మండలంలోని తగరకుంట గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 121 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ ఉరుకుందప్ప తెలిపారు. 61 మందికి అద్దాలతో పాటు కంటి శుక్ల చికిత్సలకు ఎంపిక చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.